సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 06 ఫిబ్రవరి 2022 ఆదివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 23





ఎర్ర చందనం

# స్మగ్లర్లకు కీలక పదవులు

## జగన్‌రెడ్డి అండతో చెలరేగిపోతున్న మాఫియా

# రూ.4 లక్షల కోట్ల సంపదపై కన్ను

## ఆంధ్రా వీరప్పన్‌గా మారిన మంత్రి పెద్దిరెడ్డి



## అవినీతి సొమ్ముతోనే మరోమారు ఎన్నికలకు వెళ్లాలని ప్లాన్



వేలకోట్ల ప్రజాధనంతో అవినీతి సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేసుకున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే స్మగర్లను ఉన్నతస్థాయి పదవులు కట్టబెట్టి చీకటి వ్యాపారాలను పెంచి పోషిస్తున్నారు. అందులో భాగంగా చిత్తూరు, తన సొంత జిల్లా కడపలో ఎర్రచందనం స్మగ్లర్లకు అధికారిక పదవులు కట్టబెట్టి అవినీతిపరులకు అధికారిక హోదాలు కట్టబెట్టారు. దీంతో రాష్ట్రంలో పరిస్థితి కంచే చేనుమేసిన చందంగా తయారైంది. చిత్తూరు జిల్లాలో ఎన్నికల సమయంలో తమకు ఆర్థిక, అంగబలాలు సమకూర్చిన ప్రస్తుత ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అనుచరుడు, ఎర్రచందనం స్మగ్లర్ విజయానందరెడ్డికి ఏకంగా ఆర్టీసి వైస్ చైర్మన్ పదవి కట్టబెట్టారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనుసన్నల్లో ఈయన పెద్దఎత్తున ఎర్ర చందనాన్ని శేషాచలం అడవులనుంచి వివిధ మార్గాల్లో చెన్నయ్ కు తరలించి అక్కడనుంచి విదేశాలకు స్మగ్లింగ్ చేస్తున్నారు. గజ్జెల శ్రీకాంత్ రెడ్డి అనే స్మగ్లర్ మంత్రి పెద్దిరెడ్డి అండదండలతో పెద్దఎత్తున ఎర్రచందనం స్మగ్లింగ్ కు పాల్పడుతూ వందలకోట్లరూపాయల అవినీతికి పాల్పడుతున్నాడు.

అమరావతి: అంతర్ రాష్ట్ర ఎరచందనం స్మగ్లర్‌గా పేరొందిన కొల్లం గంగిరెడ్డి ప్రస్తుతం రైల్వేకోడూరు నియోజకవర్గంలో వైసిపినేతగా చలామణి అవుతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన గంగిరెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు నేతృత్వంలో శేషాచలం అడవుల్లో ఎర్రచందనాన్ని భారీఎత్తున స్మగ్లింగ్ చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో ఎమ్మెల్యే రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి కూడా ఎర్రచందనం స్మగ్లింగ్ లో మునిగి తేలుతున్నాడు. తిరుపతికి చెందిన ఒక సిఐ స్థాయి ముఖ్య పోలీసు అధికారి ఎర్రచందనం స్మగ్లింగ్ లో కీలకపాత్ర పోషిస్తున్నారు.



ఎర్రచందనం స్మగ్లింగ్ తో సంబంధం ఉన్న వైసిపి నేతలు

1). పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (రాష్ట్ర పంచాయితీరాజ్, గనులశాఖ మంత్రి) 2). చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (చంద్రగిరి శాసనసభ్యుడు)

(తరువాయి 2వ పేజీలో)

# ఎర్ర చందనం స్మగ్లర్లకు కీలక పదవులు

(మొదటి పేజీ తరువాయి)

3). కొల్లం గంగిరెడ్డి (రైల్వేకోడూరు వైసిపినేత) 4). కొరుముట్ల శ్రీనివాసులు (రైల్వేకోడూరు ఎమ్మెల్యే) 5). మంత్రి నారాయణస్వామి అనుచరుడు విజయానందరెడ్డి (ఆర్టీసి వైస్ ఛైర్మన్), 6). ఎమ్మెల్యే రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి. 8). వైసిపి నేత గట్టు బాబు 9). వైసిపి నేత శ్రీకాంత్ రెడ్డి 10). గజ్జల శ్రీనివాసరెడ్డి. 11). మస్తాన్ వలి (కర్నూలు).

### శేషాచలంపైనే కన్ను ఎందుకు?

ప్రపంచంలో అత్యంత విలువైన ఎర్రచందనం శేషాచలం అడవుల్లో మాత్రమే లభిస్తోంది. ఇక్కడ లభించే గ్రేడ్ - ఎ రకం టన్ను 1.95 కోట్లు, గ్రేడ్ - బి రకం టన్ను 48.45 లక్షల నుంచి 1.55 కోట్ల వరకు పలుకుతోంది. 1600 చదరపు కిలోమీటర్ల దూరంలో చిత్తూరు, కడప జిల్లాల్లో 1600 చదరపు కిలోమీటర్ల దూరంలో విస్తరించి ఉన్న శేషాచలం అడవుల్లో ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం కోటి ఎర్రచందనం చెట్లు ఉన్నాయి. ఇందులో 16లక్షల ఎర్రచందనం చెట్లు వినియోగానికి సిద్ధంగా ఉన్నాయి. ఒక్కొక చెట్టుద్వారా ద్వారా 200 కిలోల మేలురకం ఎర్రచందనం లభిస్తోంది. దీనివిలువ ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం రూ. 25లక్షలు. ప్రస్తుతం శేషాచలంలో కోతకు సిద్ధంగా ఉన్న 16లక్షల ఎర్రచందనం చెట్ల విలువ అక్షరాలా రూ. 4లక్షల కోట్ల రూపాయలు. ఇంత విలువైన సంపద కాబట్టే దీనిపై వైసిపి నేతల కన్నుపడింది. కొడితే కుంభస్థలాన్ని కొట్టాలన్న సూత్రాన్ని వంటబట్టించుకున్న వైసిపి నేతలు అధికారం అండతో లక్షల కోట్లరూపాయల విలువైన ఈ ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ వేలకోట్లరూపాయల దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ అవినీతి సొమ్మునే రాబోయే ఎన్నికల్లో డంప్ చేసి ఫలితాలను తమకు అనకూలంగా మలుచుకోవాలన్నది జగన్ రెడ్డి అండ్ కో ప్లాన్.

### రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతున్న ప్రధాన మార్గాలు:

శేషాచలం అడవుల్లోని ఎర్రచందనాన్ని వైసిపినేతలు ప్రస్తుతం చిత్తూరు, కడప జిల్లాల్లోని 8రూట్ల ద్వారా చెన్నయ్, బెంగుళూరుకు తరలిస్తున్నట్లు మా పరిశీలనలో వెల్లడైంది. ఏ రూట్లలో ఎవరు ఎర్రచందనం తరలించాలనే విషయమై వారికి పూర్తి అవగాహన ఉంది. ఒకరి రూటుకు మరొకరు వెళ్లకుండా ఈ ఎనిమిది రూట్లను పంచుకొని అధికార యంత్రాంగాన్ని గుప్పెట్లో పెట్టుకొని యథేచ్ఛగా స్మగ్లింగ్ కార్యకలాపాలు సాగిస్తున్నారు.

1. పీలేరు - రాయచోటి - పులివర్ల - పాకాల - పెనుమూరు - కొత్తపల్లి మిట్ట మీదుగా తమిళనాడు.

2. జిడి నెల్లూరు నియోజకవర్గంలోని పచ్చికాపలం - పల్లిపట్టు - సాగికుప్పం -

3. రాజంపేట - రైల్వేకోడూరు - నెల్లూరు రోడ్డు - చిట్యాల - గూడూరు - నాయుడు పేట మీదుగా చెన్నయ్.

4. పీలేరు - పించా - కెవిపల్లి - రాయచోటి - చుండుపల్లి - చెర్లోపల్లి వయా బి..కొత్తకోట - బెంగుళూరు.

5. పీలేరు - పూతలపట్టు - ఐరాల వయా రాణిపేట - చెన్నయ్.

6. రాజంపేట- రైల్వేకోడూరు - రేణిగుంట - పుత్తూరు మీదుగా చెన్నయ్.

7. శేషాచలం - భాకరాపేట - తలకోన మీదుగా చెన్నయ్.

8. చంద్రగిరి - నరబయలు - యర్రావారిపాలెం మండలం కమళ్ల మీదుగా చెన్నయ్

### ఏపీ వీరప్పన్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ఎర్రచందనం మాఫియాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వీరప్పన్ ను మించిపోయాడు. రాయలసీమలో ఎర్రచందనం చెట్టు అనేది లేకుండా నరికి వేస్తూ స్మగ్లర్లకు విదేశాలకు తరలించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాడు. రాష్ట్ర సరిహద్దు నుండి దేశ సరిహద్దు దాటే వరకు స్మగ్లర్లకు పెద్దిరెడ్డి పూర్తి సహకారం అందిస్తున్నారు. పొరుగు రాష్ట్రాల్లో పట్టుబడ్డ ఎర్రచందనం మాఫియాలో ఎక్కువ మంది పెద్దిరెడ్డి మనుషులే ఉన్నారు. చిత్తూరు జిల్లా నుండే మూడేళ్లలో పదివేల కోట్లకు పైగా విలువ చేసే ఎర్రచందనాన్ని మాయం చేసినట్లు సమాచారం. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి అక్రమాలను ప్రశ్నించిన డాక్టర్ అనితారాని, జడ్జి రామకృష్ణ, దళిత యువకుడు విక్రమ్ ను చిత్రహింసలకు గురి చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణాతో కోట్లు కొల్లగొట్టి నేర సామ్రాజ్యానికి తెరలేపాడు.



### మిథున్ రెడ్డి సహకారంతో రెచ్చిపోతున్న మాఫియా

వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకురావడం చేతకాని మిథున్ రెడ్డి సహజ వనరులను దోచుకోవడంలో మాత్రం ముందు వరుసలో ఉన్నాడు. ఎర్రచందనం మాఫియా కు అండగా నిలవడంతో తండ్రి పెద్దిరెడ్డిని మించిపోయాడు. కోట్ల రూపాయిల ఎర్రచందనం రాష్ట్రం దాటించడంతో అధికారికంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా మిథున్ రెడ్డి స్మగ్లర్లకు పూర్తి సహకారం అందిస్తున్నాడు. స్మగ్లర్లతో వైసీపీ నేతలకు ఎంతటి సంబంధాలు ఉన్నాయో చెప్పేందుకు వారితో మిథున్ రెడ్డి దిగిన ఫోటోలే నిదర్శనం.

### చెవిరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో.

వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎర్రచందనం అక్రమ రవాణానే ఆదాయ వనరుగా పెట్టుకున్నారు. ఎర్రచందనం చెట్లను కూలీలను తీసుకొచ్చి నరికివేత నుండి స్మగ్లింగ్ చేసే గ్యాంగ్ ను దగ్గరుండి సమన్వయం చేసుకోవడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. గతంలో ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసే నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసులను బెదిరించి విడుదల చేయించుకున్నాడు. పుష్ప సినిమాకు మించి ఎర్రచందనం మాఫియాను చెవిరెడ్డి నడుపుతున్నారు. రేషన్ బియ్యం వాహనాలను ఎర్రచందనాన్ని రవాణా చేయడానికి వినియోగిస్తున్నాడు. ఎటునుండి అడవుల్లోకి వెళ్లాలి, ఎక్కడికి రవాణా చేయాలి, ఎవరికి విక్రయించి, ఎంత కూలీలు పంచాలి అనే మొత్తాన్ని చూసుకునేది చెవిరెడ్డినే.

> కొడితే కుంభస్థలాన్ని కొట్టాలన్న సూత్రాన్ని వంటబట్టించుకున్న వైసిపి నేతలు అధికారం అండతో లక్షల కోట్లరూపాయల విలువైన ఈ ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ వేలకోట్లరూపాయల దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ అవినీతి సొమ్మునే రాబోయే ఎన్నికల్లో డంప్ చేసి ఫలితాలను తమకు అనకూలంగా మలుచుకోవాలన్నది జగన్ రెడ్డి అండ్ కో ప్లాన్.

### స్మగ్లింగ్ డబ్బుతో సినీ హీరోయిన్లకు వల!

వైసీపీ నేతల అండదండలతో రెచ్చిపోయిన ఎర్రచందనం స్మగ్లర్లు ఆకాశమే హద్దుగా కోట్లు కొల్లగొట్టారు. అక్రమ మార్గం ద్వారా ఆర్జించిన కోట్ల సంపదతో పలువురు స్మగ్లర్లు విలాసాల్లో మునిగితేలారు. హీరోయిన్లు, మోడల్స్ తో సహజీవనాలు చేశారు. భారీ పెట్టుబడులు పెట్టి సినిమాలు తీశారు. వైసీపీ నేత, స్మగ్లర్ మస్తాన్ వలీ లీలలు అన్నీ ఇన్నీ కావు. చందనం రవాణాలో సంపాదించిన దొంగ సొమ్ముతో మస్తాన్ వలీ సినిమాలు తీశాడు.. సినిమాలపై ఇష్టంతో వచ్చిన అనేకమంది వర్ధమాన నటీమణులను మస్తాన వలీ ట్రాప్ చేశాడు. ఆ బాధితుల్లో నీతూ అగర్వాల్ ఒకరు. సినిమాలపై వ్యామోహంతో అవకాశాలు కల్పిస్తాడనే ఆశతో నీతూ అగర్వాల్ మస్తాన్ వలీ మాటలు నమ్మి మోసపోయింది. చివరకు ఎర్ర చందనం స్మగ్లర్లకు సహకరించిన కేసులో అరెస్ట్ అయ్యింది.

### స్మగ్లింగ్ బరితెగింపు పతాకస్థాయికి

తమిళనాడుకు చెందిన కూలీలకు పెద్ద మొత్తంలో డబ్బు ముట్టజెపుతూ ఎర్రచందనాన్ని విదేశాలకు అక్రమంగా ఎగుమతి చేసి వేల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. వైసీపీ నేతలు స్వయంగా కూలీలకు మారణాయుధాలు అందించి అడవుల్లోకి పంపుతున్నారు. పాలకుల అండదండలతో మూకుమ్మడిగా అటవీ అధికారులను చంపేందుకూ కూలీలు వెనుకాడటం లేదు. కొన్ని నెలల క్రితం ఓ అటవీ అధికారితో పాటు గార్డునూ స్మగ్లరు కాల్చి చంపారు. చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాల నుంచి కలప ముందుగా చెన్నైకి ఆ తర్వాత పలు మార్గాల్లో విదేశాలకూ తరలిపోతోంది. ఓవైపు కూలీలకు అవసరాలకు వాడుకుంటూ మరోవైపు స్మగ్లర్లను అడ్డుపెట్టుకుని వైసీపీ నేతలు కోట్లు కొల్లగొడుతున్నారు. స్మగ్లింగ్ చేసుకునేందుకే తిరుమలకు మూడో ఘాట్ రోడ్డు వేసి అన్నమయ్య పేరు పెట్టాలని ప్రయత్నించారంటే వైకాపా లో ఎంత పెద్ద తలకాయలు ఉన్నాయో అర్థమవుతుంది.

# హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాల్సిందే

- ప్రజల ఆకాంక్షను వ్యతిరేకిస్తున్న ప్రభుత్వం
- హిందూపురంలో అభివృద్ధి ఆగిపోయింది
- జిల్లా సాధన కోసం వైసీపీ నేతలు రాజీనామా చేయాలి
- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ





**హిందూపురం:** హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాల్సిందేనని హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ డిమాండ్ చేశారు. హిందూపురం నుండి అఖిలపక్ష నేతలతో కలిసి శనివారం అనంతపురం బయలదేరి వెళ్లి హిందూపురం కేంద్రంగా సత్యసాయి పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. బాలకృష్ణతో పాటు కొద్దిమంది నేతలకు మాత్రమే లోపలికి అనుమతి ఇచ్చారు. మిగిలిన నేతలు కార్యాలయం బయటే ఉండి నిరసన తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షక వ్యతిరేకంగా ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. హిందూపురానికి జిల్లాగా అన్ని అర్హతలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఇటీవల కొత్త జిల్లాల ఏర్పాటును ప్రభుత్వం తెరపైకి తెచ్చిందని, ఈ నేపథ్యంలో కొద్దిరోజులుగా హిందూపురంలో ఆందోళనలు కొనసాగుతున్నాయని తెలిపారు. అవసరమైతే సీఎం జగన్‌ను కలుస్తానని, జిల్లా కేంద్రం సాధన కోసం వైసీపీ నేతలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పుట్టపర్తిని జిల్లా చేయడం అక్కడి వాసులకు ఇష్టంలేదన్నారు. హిందూపురంలో అభివృద్ధి పనులు ఆపేశారని, ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. విపక్షాలన్నీ ఉమ్మడిగా ఉద్యమిస్తాయని హెచ్చరించారు. సత్యసాయి జిల్లా పేరుపై అభ్యంతరం లేదని, కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టడం పొలిటికల్ స్టంట్‌లో భాగమేమన్నారు. ఎన్టీఆర్‌పై వైసీపీకి నిజంగా ప్రేమ ఉంటే అన్న క్యాంటీన్లు ఎందుకు తీసేస్తారని ప్రశ్నించారు.

# పాఠశాలల విలీన ప్రక్రియను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలి : ప్రణవ్‌గోపాల్



**అమరావతి:** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పాఠశాలల విలీన ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, పాఠశాలల విలీన ప్రక్రియ వల్ల బాలికలు గ్రామాలలో విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి ప్రణవ్‌గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వ విధానం స్వాతంత్రానికి పూర్వం విద్యావ్యవస్థ లాగా బాలికలకు విద్యను దూరం చేసే విధంగా ఉందన్నారు. విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు... దానిని దూరం చేసే హక్కు ఏ రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్న సంగతి వైసీపీ ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. అసంబద్ధంగా కొనసాగిస్తున్న పాఠశాలల విలీన ప్రక్రియను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయకపోతే రాష్ట్ర వ్యాప్త టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని ప్రణవ్‌గోపాల్ హెచ్చరించారు.

# వైసీపీ నాయకులు జేట్యాక్స్‌తో కళకళలాడుతుంటే... కరెంట్ లేక ప్రజలు మగ్గిపోతున్నారు

## రాష్ట్రంలో జగనన్న విద్యుత్ కోతల పథకం ప్రారంభం

## - ఏలూరి సాంబశివరావు



**అమరావతి:** రాష్ట్రంలో జగనన్న విద్యుత్ కోతల పథకం ప్రారంభమైందని.. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎద్దేవా చేశారు. అప్రకటిత విద్యుత్ కోతల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం చేతకాని తనం వల్ల విద్యుత్ రంగం కుప్పకూలిందని సాంబశివరావు ఆరోపించారు. విద్యుత్ రంగంలో ఈ ఏడాది బ్రహ్మాండంగా వర్షాలు పడి నీరు సమృద్ధిగా ఉన్నా... బొగ్గు కొరత ఎక్కడా లేకపోయినా శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు అన్ని గ్రామాల్లో అప్రకటితంగా కరెంట్ కోతలు పెడుతున్నారు. సమర్ధవంతమైన పాలన లేకపోవడం వలన కమీషన్ల కక్కుర్తి కోసం వ్యవస్థలన్నింటిని అస్థవ్యస్థం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. విభజన తరువాత 22మిలియన్ యూనిట్లలోటు ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు తన అనుభవంతో మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని, నాడు టీడీపీ హయాంలో 24 గంటల విద్యుత్ అందించామని, 9,529 మె.గా వాట్ల ఉత్పత్తి సామర్థ్యం నుంచి 19,080 మె.గా. వాట్ల ఉత్తత్తి సామర్థ్యం పెంచి ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. కాని నేడు జగన్‌రెడ్డి చేతగాతనంలో విద్యుత్ వ్యవస్థను కుప్పకూల్చారు. 6 సార్లు విద్యుత్ పెంచి రూ.30వేల కోట్ల భారం ప్రజలపై వేశారు. నేడు కరెంట్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుంది తెలియని పరిస్థితి. పంట చేతికి వచ్చే సమయానికి విద్యుత్ సరఫరా అస్థవ్యస్థం కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. రైతులకు కనీసం ఇస్తానన్న 9 గంటల కరెంట్ సక్రమంగా ఇవ్వకపోగా మోటర్లకు మీటర్లు పెట్టి వేల కోట్ల భారం వేస్తున్నారు. డిస్కమ్‌ల పేరుతో రూ.6వేల కోట్లకుపైగా అప్పులు తెచ్చి వాటిని దారి మళ్లించారు. ఒక సమర్ధవంతమైన పరిపాలన నుంచి పగ్గాలు చేపట్టిన జగన్‌రెడ్డి అసమర్ధంతో, చేతివాటంతో విద్యుత్ వ్యవస్థను భ్రష్టుపట్టించారని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీఏల ద్వారా రూ.3 కన్నా తక్కువగా దొరుకుతున్న విద్యుత్‌ను కాదని పీపీఏలు రద్దు చేసి రూ.14 నుంచి రూ.17 వరకు కొనుగోలు చేయడం అవినీతికి ఆస్కారం కలిగించడం కాదా? అని ప్రశ్నించారు. టీడీపీ హయాం 5 ఏళ్లల్లో ఏనాడు విద్యుత్ చార్జీలు పెంచలేదు. అదే విధంగా భవిష్యత్‌లో విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని చంద్రబాబు నాయుడు హామీనిచ్చారు. దాని కోసం ముందు చూపుతో సోలార్, విండ్ పవర్లతో పాటు అన్ని ప్రత్యామ్నాయలను ఉపయోగించారు. కాని జగన్‌రెడ్డి మాత్రం నగరాల్లో ప్రీపెయిడ్ మీటర్లు పెట్టి ముందుగానే కరెంట్ బిల్లులు వసూళ్లు చేసే స్థాయికి దిగజారారు అని మండిపడ్డారు. దిగజార్చారు.

### విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టాలి

ఏపీలో 27,310 మె.గా. వాట్ల సామర్థ్యం ఉంటే... 30వేల మిలియన్ యూనిట్లు మాత్రమే ప్రొడక్షన్ చేస్తున్నారు. తెలంగాణలో 14,408 మె.గా. వాట్ల సామర్థ్యం ఉంటే... 30,091వేల మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేస్తున్నారు. ఓరిస్సాలో 12,258 మె.గా. వాట్ల సామర్థ్యం ఉంటే 35,578 మిలియన్ యూనిట్ల ప్రొడక్షన్ చేస్తున్నారు. చత్తీస్ ఘడ్ 24,659 మె.గా వాట్ల సామర్థ్యం ఉంటే 73,084 యూనిట్ల ప్రొడక్షన్ చేస్తున్నారు. విభజన తరువాత తెలంగాణ సర్ ప్లస్‌లోకి వస్తే ఏపీ సర్ ప్లస్ నుంచి డెఫ్ షీట్‌లోకి ఎందుకు పడిపోయాం. దానిని జగన్ రెడ్డి అసమర్ధత కాదా? రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు జే ట్యాక్స్ తో కలకలలాడుతుంటే... కరెంట్ లేక ప్రజలు మగ్గిపోతున్నారు. ప్రజలు ఒకప్పుడు కరోనా వ్యాక్సిన్ కోసం ఎదురుచూస్తే నేడు కరెంట్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి. జగన్ రెడ్డి ఇప్పటికైనా కళ్లె తెరిచి మీ అవినీతిని పక్కన పెట్టి విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ ఆయకట్టు కింద ఏ మేజర్ కాలువకు పూర్తి సామర్థ్యంతో నీరందడం లేదు. ఇప్పటికే జిల్లాలో ఖరీఫ్ పంట దెబ్బతిన్నా... రైతులు ఉన్న కొద్దిపాటి నీటితో మొక్కజోన్న సాగు చేశారు. పంట కోతకు వచ్చే సమయంలో నీటి అవసరాలు అధికంగా ఉంటాయి కాబట్టి నీరందించాలని ఏలూరు సాంబశివరావు డిమాండ్ చేశారు. రైతులకు సరైన గిట్టుబాటు ధరలతో పాటు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు.

# ఆపత్కాలంలో కరోనా బాధితులకు అండగా తెలుగుదేశం

## ఆపదలో ఉన్న వారికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఆపన్న హస్తం






సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా నిరంతరాయంగా ప్రజాసేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంది. అన్ని రాజకీయ పార్టీల్లా ప్రజలంటే కేవలం ఓటర్లుగానే భావించేలా కాకుండా వారిని అక్కున చేర్చుకొని ఏ కష్టం వచ్చినా మేమున్నామనే భరోసాను నింపుతూ పేదల పక్షానా నిలిచిన ఏకైక పార్టీ టీడీపీ. ఎగిరే టీడీపీ జెండా ప్రజల పాలిట అండగా నిలుస్తూ ధైర్యాన్ని నింపుతుంది. కోవిడ్ - 2019 వచ్చినప్పుడు ప్రపంచమంతా ఒణికితే మన ముఖ్యమంత్రి మాత్రం కోవిడ్ అంటే It Comes and goes... ఒక్క పారసిట్మాల్లా టాబ్లెట్ వేసుకుంటే సరిపోతుందని ఉచిత సలహాలిచ్చి చేతులు దులుపుకున్నారు. కోవిడ్ విశ్వరూపానికి లక్షల కుటుంబాలు రోడ్డున పడ్డాయి, వేల మంది మృత్యువాత పడ్డారు, వందల మంది చిన్నారులు అనాదలయ్యారు. ఆఖరికి కేంద్రం ఇచ్చిన సాయాన్ని సైతం పక్క దారి పట్టించారు. వ్యాక్సిన్, బ్లీచింగ్ లతో పాటు కోవిడ్ బాధితులకు అందించే ఆహారంలోను అవినీతిని బొక్కి అందళం ఎక్కారు గాని రోగులకు, బాధితులకు కించింత్ సాయాన్ని సైతం అందించలేకపోయారు.

ఒక వైపు కరోనా విలయతాండవం... మరో వైపు ఆర్థికంగా కుటుంబాలకు కుటుంబాలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎన్టీఆర్ ట్రస్ట్ వారి పాలిట ఆపద్బాంవుడిలా నిలిచింది. మొదటి వేవ్ నుండి మూడో వేవ్ వరకు తెలుగుదేశం పార్టీ, ఎన్టీఆర్ ట్రస్ట్ సంయుక్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ఎంతో మంది కరోనా రోగులు, ఉపాధి కోల్పోయిన పేదలకు అండగా నిలుస్తున్నాయి. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల్ని జగన్మోహన్ రెడ్డి నడిరోడ్డుపై పడేసినా ...తామున్నాం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ కొండంత భరోసా ఇవ్వడమే కాకుండా, సహాయం అన్నవారికి అండగా నిలుస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న విధానం అభినందనీయం, అనిర్వచనీయం.

జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యం, ప్రభుత్వ లోపభూయిష్ట విధానాలతో రాష్ట్రంలో కరోనా విలయతాండవం చేస్తోంది. ఇప్పటి వరకూ మొత్తం 18,82,096 మంది కరోనా బారిన పడ్డారు. 12,630 మంది కరోనాకు బలయ్యారు. ఒకానొక దశలో రాష్ట్రంలో లక్షా 50 వేల వరకూ యాక్టివ్ కేసులు ఉన్నాయి. ముందు నుంచీ పగడ్భందీ వ్యూహం, ప్రణాళిక లేకపోవడంతో వ్యాక్సిన్ పంపిణీని వైసీపీ ప్రభుత్వం ఒక ప్రహసనంలా మార్చేసింది. మొదటి డోసు వేయించుకున్న వారికి రెండో డోసు అనుమానమే. అలాగే 45 సంవత్సరాల లోపు వారికి మే 1 నుంచి టీకా వేయడం మొదలుపెడతామని ఆర్భాటపు ప్రకటనలు చేసిన పాలకులు ఆ దిశగా ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. అంతేకాకుండా కరోనా భారిన పడి ఆసుపత్రుల బిల్లులు కట్టలేక వేలాది కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయి. అయితే ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది ఆసుపత్రులకు వెళ్లకుండా ఇంటి వద్దనే డాక్టర్ల సలహాలు పాటిస్తూ ఆర్థికంగా నష్టపోకుండా నిలబడ్డారు.

### కరోనా సెకండ్‌వేవ్‌లో టీడీపీ, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల వివరాలు

1. అత్యవసర వైద్య విభాగం ఏర్పాటు
2. జూమ్ ద్వారా టెలీ మెడిసిన్
3. ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్లు ఏర్పాటు
4. తెలుగు రాష్ట్రాల్లో 6 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు ఏర్పాటు
5. కరోనా బాధితులకు అండగా స్వచ్ఛంద విరాళాలు
6. అనాథ శవాలకు అంతిమ సంస్కారం
7. కరోనా వారియర్స్ కు చంద్రబాబు లేఖలు
8. క్షేత్రస్థాయిలో కోవిడ్ బాధితులకు మందుల సరఫరా, అన్నదాన కార్యక్రమాలు
9. కొవిడ్ బాధితులకు పరామర్శ

### అత్యవసర వైద్య విభాగం ఏర్పాటు:

కరోనా బాధితులకు మందుల కంటే ముందుగా కావాల్సింది ధైర్యం, భరోసా.. చాలా మంది కరోనా వచ్చిందన్న భయంతో చనిపోయిన సంఘటనలు మనం చాలా చూశాం. కాని నేడు ఎన్టీఆర్ ఆధ్వర్యంలో కరోనా వచ్చిన వారిలో ధైర్యాన్ని నింపుతూ వైరస్ పట్ల అవగాహనను పెంచుతుంది. కరోనా తీవ్రత, వైద్య సదుపాయాల కల్పనలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాన్ని దృష్టిలో పెట్టుకుని బాధితుల సహాయార్థం ఆన్ లైన్ లో ప్రఖ్యాత వైద్యులచే వైద్య సహాయం అందించడం జరుగుతుంది. బాధితులు 8801033323 అనే నెంబర్ కు మిస్ కాల్ ఇవ్వడం ద్వారా జూమ్ లింక్ ఆ నెంబర్

మిగతా వివరాలు 5వ పేజీలో




"కరోనాకు వ్యాక్సిన్ విరుగుడు అయితే... బాధితుడికి ఎన్టీఆర్ ట్రస్ట్ ధైర్యం. ఎప్పుడైతే ఎన్టీఆర్ ట్రస్ట్ క్షేత్రస్థాయిలో సమావేశాలు జరిపి అట్టడుగుడు బాధితులకు అండగా నిలుస్తుందో అప్పటి నుండి ప్రజలు కరోనా అంటే భయం పోయింది. ఎటువంటి సంకేతాలున్నా వెంటనే ఒక మిస్ కాల్ ద్వారా ఎన్టీఆర్ ట్రస్ట్ డాక్టర్ల సలహాలు, సూచనలు తెలుసుకుంటూ కరోనాను తరిమికొడుతున్నారు. ఇంతటి మహాత్తరమైన సేవా కార్యక్రమాలు చేపట్టిన నారా భువనేశ్వరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. మాస్క్ ధరిస్తూ, భౌతిక దూరం పాటించాలి".

# ఆపత్కాలంలో కరోనా బాధితులకు అండగా తెలుగుదేశం

4వ పేజీ అనంతరం

పంపబడుతుంది తద్వారా కరోనా బాధుతులు అమెరికాలో ప్రముఖ తెలుగు వైద్యుడు డాక్టర్ లోకేశ్వరరావు సహా పలువురు రాష్ట్ర, ప్రపంచస్థాయి వైద్యులచే ప్రతి రోజూ ఉదయం 8 గంటలకు ఆన్ లైన్ ద్వారా విలువైన సూచనలు అందుతున్నాయి. ఈ కార్యక్రమానికి గత మూడు రోజుల నుండి 1,855 మంది కరోనా బాధితులకు వైద్యులు అమూల్యమైన సలహాలు, సూచనలు అందించడంతో దాదాపు 95 శాతం మంది కోలుకున్నారు. అలాగే కోవిడ్ బాధితులకు, వారి కుటుంబసభ్యులకు ఉచితంగా మందులు, పరీక్షలు అత్యసరమైతే ఆక్సిజన్ సిలిండర్ లను ఉచితంగా అందజేయడం జరిగింది. వైద్య సహాయం కోసం 337 మంది, ఆర్థిక పరమైన సహాయం కోసం 44 మంది, ఆక్సిజన్ అవసరం కోసం 111 మంది, బెడ్లు కోసం 470 మంది, బ్లడ్ కోసం 407 మంది ...ఇలా 1,500కు పైగా రిక్వెస్టులు రాగా... వాటిలో 65శాతం పైగా పూర్తిచేశాం.

**జూమ్ ద్వారా టెలీ మెడిసిన్:**

కోవిడ్ బాధితులకు సకాలంలో సాయం చేయాలనే సదుద్దేశంతో ఎన్టీఆర్ ట్రస్ట్ కాల్ సెంటర్ ను అందుబాటులోకి తెచ్చింది. కరోనా బాధితులు ఎవరైనా తమకు అవసరమైన సహాయం పొందేందుకు ఈ కాల్ సెంటర్ 24/7 అందుబాటులో ఉంటుంది. ఏ సమయంలోనైనా బాధితులు ఈ కాల్ సెంటర్ కు ఫోన్ చేసి అవసరమైన సాయం పొందవచ్చు. హెూప్ -హెల్ప్ నినాదంతో కరోనా రోగులకు టెలీ మెడిసిన్ ద్వారా వైద్య బృందం ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తోంది.

**ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్లు ఏర్పాటు:**

ఆస్పత్రుల్లో బెడ్లు, ఆక్సిజన్ అందించలేని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హెూమ్ ఐసోలేషన్ కు ప్రోత్సహిస్తూ చేతులు దులుపుకుంటోంది. ఐసోలేషన్‌లో ఉంటున్న వారికి కనీసం కరోనా కిట్లు కూడా అందించడం లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కరోనా రోగులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని హెూమ్ ఐసోలేషన్ లో చికిత్స పొందుతున్న కరోనా బాధితుల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ 40 ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్లను అందుబాటులోకి తెచ్చింది.

**తెలుగు రాష్ట్రాల్లో 6 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు ఏర్పాటు:**

కోవిడ్ ఉధృతి నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో 6 ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటుకు ఎన్టీఆర్ ట్రస్టు ముందుకొచ్చింది. ఏపీలో నాలుగు, తెలంగాణలో రెండు ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. హెరిటేజ్, సీఎస్ఆర్ ఫండ్స్ సహకారంతో ఏపీలోని రేపల్లె, పాలకొల్లు, కుప్పం, టెక్కలిలో ప్లాంట్ల నిర్మాణానికి చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**కరోనా బాధితులకు అండగా స్వచ్ఛంద విరాళాలు:**

ఎన్టీఆర్ ట్రస్ట్ చేపట్టిన సేవా కార్యక్రమాలకు అనూహ్య స్పందన లభిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటివరకు రూ. 25 లక్షల విరాళాలు అందాయి. ఈ సేవా కార్యక్రమాల్లో తాము సైతం అంటూ న్యూజిలాండ్ తెలుగుదేశం పార్టీ అభిమానులు రూ. 5 లక్షల విరాళాన్ని అందించారు. కృష్ణాజిల్లాకు చెందిన గుత్తికొండ వీరభద్రరావు రూ. 1,11,116, కాట్రగడ్డ రామకృష్ణ ప్రసాద్, ఆయన మిత్రులు కలిపి రూ. 5 లక్షలు విరాళం ఇచ్చారు.

**అనాథ శవాలకు అంతిమ సంస్కారం:**

సెకండ్ వేవ్‌లో కొన్ని చోట్ల కరోనా మృతులను పట్టించుకోకుండా రోడ్డు పక్కన పడేయడం వంటి ఘటనలు కలిచివేస్తున్నాయి. కరోనా మృతుల చివరి మజిలీ గౌరవప్రదంగా సాగేలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతిమ సంస్కారాలు నిర్వహించే బృహత్కర కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందుకోసం ప్రత్యేక వాహనాలను సిద్ధం చేసి గౌరవంగా అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

**హెూప్ చాంపియన్స్:**

వీరు క్షేత్రస్థాయిలో పనిచేసే వాలంటీర్లు. 900 మందికి పైగా హెూప్ చాంపియన్లుగా ఉన్నారు. వీరు ప్రజలకు ఏ అవసరం వచ్చినా త్వరితగతిన సాయం చేస్తారు. కొవిడ్ ప్రోటోకాల్ వివరించడం, వాట్సాప్ నెట్ వర్క్ ద్వారా ప్రజలను కలవడం వీరి కర్తవ్యం.

**క్షేత్రస్థాయిలో కోవిడ్ బాధితులకు సేవా కార్యక్రమాలు:**

రాష్ట్ర, జిల్లా, పార్లమెంటరీ, మండల, గ్రామ స్థాయిలో వేలాదిమందికి ఉచితంగా మందులు, భోజనం, నిత్యావసర వస్తువులు తదితర సహాయాలను అందిస్తున్నారు. సెకండ్ వేవ్ మొదలైనప్పటి నుంచి ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. దాదాపు 24 నియోజకవర్గాల్లో అన్నదానం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. అదే విధంగా 16 నియోజకవర్గాల్లో ఇతర సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇప్పటి వరకూ 31,190 మందికి ఆహారం అందించడం జరిగింది.

**కొవిడ్ బాధితులకు పరామర్శ:**

కొవిడ్ పేషెంట్ల ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు వారికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు కొన్ని నియోజకవర్గాల్లో నర్సులు, ఫ్రంట్ లైన్ వారియర్స్, పార్టీ నేతలతో మాట్లాడించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం 106 నియోజకవర్గాల్లో జరిగింది.

# భారతి సిమెంట్స్‌కు దోచిపెట్టేందుకు సిండికేట్లను ఏర్పాటుచేసిన ప్రభుత్వం

### - పెరిగిన సిమెంట్ ధరలతో సామాన్యులపై పెనుభారం
### - జగన్ రెడ్డి పాలనలో ప్రజలపై భారాలు తప్ప.. అభివృద్ధి శూన్యం
### - నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి

**అమరావతి:** "భారతి సిమెంట్ బ్రాండ్ అంబాసిడర్‌గా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఓ వైపు సాక్షికి ప్రకటనలు, మరోవైపు భారతి సిమెంట్‌కు సప్లై కాంట్రాక్టులు ఇవ్వడమే మూడేళ్లలో జగన్ రెడ్డి ప్రభుత్వం సాధించిన ప్రగతి" అని టిడిపి నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి వచ్చిన తర్వాత ధరల భారంతో సామాన్యులు, పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే ఇసుక మాఫియాతో నిర్మాణరంగం కుదేలైంది. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు. తాజాగా సిమెంట్ ధర రూ.60 వరకు పెరగడంతో నిర్మాణరంగంపై పెనుభారం పడుతోంది. భారతి సిమెంట్స్‌కు దోచిపెట్టేందుకు కంపెనీలను సిండికేట్‌గా మార్చారు. ఇష్టానుసారంగా సిమెంట్ ధరలను పెంచుకుంటూ పోతున్నారు. ప్రభుత్వ పనుల కోసం సిమెంట్ కొనుగోలు ఆర్డర్ లలో ఎక్కువ భాగం భారతి సిమెంట్స్‌కు కట్టబెట్టడం అధికార దుర్వినియోగం కాదా? క్విడ్ ప్రోకో విధానంలో దోచుకున్న డబ్బులతో భారతి సిమెంట్స్‌ను నెలకొల్పిన జగన్ రెడ్డి.. ఇప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇష్టానుసార ధరల పెంపుతో ప్రజలను దోచుకుంటున్నారు. చంద్రబాబు పాలనలో సిమెంట్ ధరలు పెరిగితే.. మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి సిమెంట్ ధరలు తగ్గేలా చర్యలు తీసుకోవడం జరిగింది. భారతి, ఇతర సిమెంట్ కంపెనీల ధరలను తగ్గించేందుకు జగన్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? టీడీపీ హయాంలో రూ.1500 ఉన్న ట్రాక్టర్ ఇసుక నేడు రూ.5వేలకు పెంచారు. రాష్ట్రంలో ఇసుకను



పొరుగు రాష్ట్రాలకు తరలిస్తూ.. పెద్ద ఎత్తున లూటీకి పాల్పడుతున్నారు. ఇసుకలో రూ.10వేల కోట్ల దోపిడీకి తెరలేపారు. ధరలు పెంచి నాసిరకం మద్యం విక్రయిస్తూ.. ఐదేళ్లలో రూ.25 వేల కోట్ల దోపిడీ చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో నిత్యావసరాలు పెరిగి సామాన్యులు సతమతం అవుతున్నా జగన్ రెడ్డికి పట్టడం లేదు. విద్యుత్ ఛార్జీలను 6 సార్లు పెంచి జనం జేబులు గుల్లచేస్తున్నారు. ఆర్టీసీ ఛార్జీల పెంపుతో రూ.2వేల కోట్ల భారం మోపారు. రిజిస్ట్రేషన్ ధరలు, స్టాంప్ డ్యూటీ, వృత్తి పన్నులు పెంచారు. తమ లూటీ, దుబారా కోసం అన్నింటి ధరలు పెంచుతున్నారు. జగన్ రెడ్డి పాలనలో ప్రజలపై భారాలు తప్ప అభివృద్ధి శూన్యం. రాష్ట్ర ప్రజానీకంపై ఇప్పటికే మోయలేని పన్నుల భారాన్ని మోపారు. తక్షణమే పెరిగిన సిమెంట్ ధరల విషయంలో నియంత్రణ చర్యలు చేపట్టాలి. సామాన్యులకు అందుబాటులో సిమెంట్ ధరలు ఉండేలా చూడాలి.

# జగన్ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేరు

## - వైసీపీ ప్రభుత్వంపై ఎమ్మెల్సీ రాజసింహులు మండిపాటు



**చిత్తూరు:** జగన్ పాలనలో రాష్ట్రంలో రోజురోజుకు అరాచక శక్తులు పెరిగిపోతున్నాయని టీడీపీ ఎమ్మెల్సీ రాజసింహులు మండిపడ్డారు. శనివారం చిత్తూరు నగరంలోని 49వ డివిజన్ నందు మాజీ కౌన్సిలర్ కుప్పన్న ఆధ్వర్యంలో గౌరవసభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజసింహులు మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ నేతలు అరాచక శక్తుల్లా మారి ప్రజల ఆస్తులను కొల్లగొడుతున్నారని అన్నారు. గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలోని ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని పెరిగిన నిత్యవసరాలు, కరెంట్ ఛార్జీలు, గ్యాస్ ధరలు ఇలా అనేక విధాలుగా ప్రజలను దోచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న జగన్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా రాజసింహులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్ ,నగర పార్టీ అధ్యక్షురాలు కటారి హేమలత ,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు షణ్ముగం, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నగర పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్గా చౌదరి, పార్లమెంట్ పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, పార్లమెంట్ మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ దుర్గ ,పార్లమెంట్ మహిళా సోషల్ మీడియా ఇంచార్జ్ నాగలక్ష్మి, నగర మైనారిటీ సెల్ అధ్యక్షుడు అతుభై, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నవాజ్ భాష, నగర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు గౌస్ బాష, నగర పార్టీ ఉపాధ్యక్షులు బాబు రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కంద మురుగా, ఈశ్వర్ 50వ డివిజన్ ఇన్‌చార్జ్ ఎల్ఐసి గోపి, గంగనపల్లి గోపి, కిషోర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ నిర్మాణ పనులు

## పనులు వెంటనే పూర్తి చేయాలని షేక్. ఖాదర్ డిమాండ్




**కమలాపురం:** కమలాపురం నగర పంచాయతీలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని కడప పార్లమెంట్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్. ఖాదర్ డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి కమలాపురంలో డ్రైనేజీ నిర్వహణ అధ్వానంగా తయారైందని, అసంపూర్తి పనుల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఖాదర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఎన్నికల లబ్ధి కోసం అనేక హామీలు ఇచ్చారని కానీ ఏ ఒక్కటి పూర్తి చేయాలేదన్నారు. కమలాపురం బస్టాండ్ నుండి గ్రామ చావిడి వరకు ఉన్న రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రాఘవరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.




కడప ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభించాలని స్థాణిక కలెక్టర్ కార్యాలయం వద్ద రాష్ట్ర ఉక్కు సాధన కమిటీ నిరసన

# విద్యుత్ కోతలపై రైతుల ఆందోళన

## - పశ్చిమగోదావరి జిల్లా రంగాపురంలో సబ్ స్టేషన్‌ముట్టడి



**పశ్చిమగోదావరి:** వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందిస్తామని అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం... విద్యుత్ సరఫరాలో చేతులెత్తిసిందని రైతులు మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా లింగపాలెం మండలం రంగాపురం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. కరెంట్ కోతలు లేని విద్యుత్ సరఫరా చేయాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు.

# విద్యుత్ కోతలు నిరసిస్తూ సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతన్నలు

## - మద్దతు పలికిన కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ నేతలు



**కళ్యాణదుర్గం:** విద్యుత్ కోతలు నిరసిస్తూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని సెట్టూరు సబ్‌స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ అందించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కోతలు లేని విద్యుత్‌ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ ఊర్రాల కుమార్, ఉప సర్పంచ్ అమర్ ఆంజనేయులు, బీసీ సెల్ నాయకులు నగేష్ యాదవ్, ఎక్స్ మండల కన్వీనర్ రంగనాథ శెట్టి, ఎస్సీ సెల్ ఆదిశేషయ్య. ఇమ్రాన్ ఖాన్, చంద్రశేఖర్ శెట్టి, పాలబండ్ల నరసింహారెడ్డి, నేలపాటి హనుమంతరాయుడు, సేటఆకులరాము, సీనియర్ నాయకులు తేప్పవయ్యా, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లూరు నాగేంద్రయాదవ్, వెంకటేష్ షావుకారి, గంగాధర వడ్డే, చెట్లు ఓబులయ్య, దళవాయి రాజప్ప, తాళిబోట్టి ఆంజనేయులు, ముత్రాసి గంగన్న, అయ్యగార్ల పల్లి లక్ష్మీనారాయణ, తాజిల్ భాష, మురళి, నాగభూషణం, వెట్టి తిప్పేస్వామి, రామదాసు, షాజహాన్ తదిరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ధర్నాకు టీఎన్ఎస్ఎఫ్ మద్దతు



**చీపురుపల్లి:** చీపురుపల్లిలోని స్థానిక శ్రీహర డిగ్రీ కాలేజ్ యాజమాన్యం విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూల్ చేయాడాన్ని విద్యార్థులు ధర్నా చేపట్టారు. విద్యార్థుల ధర్నాకు టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రామకృష్ణ మద్దతు పలికారు.

# కాస్త ఓపిక పట్టు అనిల్.. వడ్డీతో సహా చెల్లిస్తాం..

## - మీరూ.. మీరూ కొట్టుకుని మా పార్టీ నేతపై కేసులా?
## - వైసీపీ అధికారంలోకి వచ్చాకే రాజకీయ హత్యలు, అత్యాచారాలు
## - నెల్లూరు సిటీ టీడీపీ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



**నెల్లూరు:** అధికారం అండ చూసుకుని ఎగిరిపడే మంత్రి అనిల్ కుమార్ కొంచం ఒపికపట్టుకుని ఉండాలని, టీడీపీ అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా తీరుస్తామని నెల్లూరు సిటీ టీడీపీ ఇన్‌ఛార్జ్ కొటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు. అధికారం ఉందని కదా అని పెట్రేగి తమ నాయకులను ఇబ్బంది పెడుతున్నారని, పోలీసులతో చేత అక్రమ కేసులు బనాయించేలా ఒత్తిడి తీసుకొస్తున్నారని మండిపడ్డారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమన్నారంటే.. "అధికారం నీకు, నీ పార్టీకి కొత్త.. మాకు కాదు.. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండింతలు చేసి చూపిస్తాం. వైసీపీ అధికారంలోకి వచ్చాకే రాజకీయ హత్యలు, అత్యాచారాలు, బెదిరింపులు అధికమయ్యాయి. పార్టీలో చురుగ్గా ఉండేవారిని డబ్బుతో లొంగదీసుకోవడం, లేకుంటే అక్రమ కేసులు బనాయించడమే లక్ష్యంగా మంత్రి అనిల్ పనిచేస్తున్నారు. అనిల్ మంత్రి అయిన తర్వాత అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారు. ఇటీవల జరిగిన గొడవలో ఇద్దరు వైసీపీకి చెందిన వ్యక్తులు అరవ శ్రావణ్ కుమార్ ను జాషువా కుసుమ హరిజనవాడలో హత్యకు ప్రయత్నించారు. దీనిని అదునుగా తీసుకుని మంత్రి అనిల్ మా అనుచరుడు బాలాజీ పై అక్రమ కేసు బనాయించి కేసుల్లో ఇరికించాడు. వైసీపీకి చెందిన వ్యక్తులు ఒకరిపై ఒకరు దాడి చేసుకుని హత్యకు ప్రయత్నిస్తే దానిని తమపై బనాయించడం కుట్రకాదా.? కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసిన 24 వార్డులలో టీడీపీ డిపాజిట్లు కోల్పోలేదు. అధికారులను బెదిరించి, ప్రలోభాలకు గురిచేసి పార్టీ అబ్యర్థులను బెదిరించి గెలిపించుకున్నారు. మంత్రి అనిల్ రూ.25 కోట్లతో తన బాబాయ్ రూప్ కుమార్ యాదవ్ రూ.13 కోట్లతో ఇల్లు నిర్మించుకుని సంతోషంగా జీవిస్తూ ప్రజలను మాత్రం గాలికి వదిలేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు కపిర్ శ్రీనివాసులు, నగర అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, ఆకుల హనుమంతరావు, కొల్లూరు బాలకృష్ణచౌదరి, తనే మస్తాన్, అన్నగి ప్రసాద్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# మృతిచెందిన కార్యకర్తల భౌతికకాయానికి శ్రావణ్ కుమార్ నివాళి



**తాడికొండ:** తాడికొండ మండల పరిధిలోని గుడిపూడి, రావెల గ్రామాల్లో మృతి చెందిన పార్టీ నేత, కార్యకర్త పార్థీవ దేహాలకు గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ నివాళి అర్పించారు. గుడిపూడి గ్రామ పార్టీ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, రావెల గ్రామ కార్యకర్త కర్రి అంబయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. అంబటి శ్రీనివాసరావు, కర్రి అంబయ్య మృతి బాధాకరమని తెలిపారు. పార్టీకి తీరని లోటని అన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# అక్రమ గ్రానైట్ వ్యాపారానికి అడ్డాగా చిత్తూరు

## - గ్రానైట్ మాఫియాపై చర్యలు తీసుకోకుంటే ప్రజాపోరాటం




**చిత్తూరు:** చిత్తూరు జిల్లా అక్రమ గ్రానైట్ వ్యాపారానికి అడ్డాగా తయారైందని టీడీపీ నేత సప్తగిరి ప్రసాద్ మండిపడ్డారు. రాష్ట్ర మైనింగ్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో విలువైన గ్రానైట్ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిపోతుందన్నారు. అక్రమ గ్రానైట్ మాఫియా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అక్రమ గ్రానైట్ గురించి ప్రతిరోజు పత్రికలలో వార్తలు వస్తున్నప్పటికీ... అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమన్నారు. మైన్స్‌శాఖ అధికారులు సంబంధిత అధికారులు, అక్రమ గ్రానైట్ మాఫియాతో కలిసి ప్రజాధనాన్ని, ప్రజా సంపదను దోపిడీ చేస్తున్నారు. దీనిపైన తెలుగుదేశంపార్టీ సంబంధిత ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని, అక్రమ మైనింగ్‌పై అధికారులు చర్యలు తీసుకోకపోతే టీడీపీ ఆధ్వర్యంలో ప్రజాపోరాటం చేస్తామని హెచ్చరించారు.

# రైతులు నాశనమయ్యాక ఎవరైనా ఏం చేస్తాం?

## - మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్





**తెనాలి:** రైతులు నాశనమయ్యాక మీరు.. మేము ఏం చేస్తామంటూ మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రైతులు అన్ని విధాలా నష్టపోయారని విమర్శించారు. శనివార తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద నిరసనకు దిగారు. ఎరువులు, యూరియా కొరతపై పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి ఆందోళనకు దిగారు. ఎరువుల కొరతపై వ్యవసాయ శాఖ అధికారులను ప్రశ్నించారు. రైతులకు ఎరువులు కూడా అందకుండా ఈ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.? రైతులను పంటలు కూడా పండించకుండా ప్రభుత్వం వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై అధికారులు సరైన దృష్టి పెట్టడంలేదని అన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వడం లేదనీ, కనీసం ఎరువులు, విత్తనాలైనా సకాలంలో అందేలా ప్రభుత్వం చూడాలన్నారు. రైతుల కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానం, రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలో రాష్ట్రం ఉందని, కనీసం దాన్ని నివారించేందుకు ఈ ప్రభుత్వం ఏ కార్యక్రమమూ చేయడం లేదని ఆరోపించారు. అలంకారాలకు, కార్యకర్తలకు జీతాల రూపంలో దోచిపెట్టడానికే రైతు భరోసా కేంద్రాలున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ తీరు మారకపోతే రైతుల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు.

# ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## - ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక ఉద్యమాలకు తెదేపా సంపూర్ణ మద్దతు

## - నూకసాని బాలాజీ



**ఒంగోలు:** ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగుల పట్ల జగన్ మొండివైఖరి సరికాదని తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, ప్రకాశం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ప్రభుత్వానికి హితవు పలికారు. ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు సమంజసం కాదని వారితో సామరస్య పూర్వకంగా వ్యవహరించాలని నూకసాని తెలిపారు. అధికారంలోకి వచ్చాక వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని, గత ప్రభుత్వం చేయని విధంగా జీతాలు పెంచుతామని, ఎన్నికల ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులను మోసగించి అధికారంలోకి వచ్చిన జగన్, మళ్లీ ఉద్యోగుల జీతాలు తగ్గించలేదంటూ ప్రభుత్వం కొత్త డ్రామాలకు తెర లేపడంతోనే మొండి పట్టుదలతో చలో విజయవాడలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు తమ సత్తా చాటారని నూకసాని అన్నారు. పిఆర్సి సాధన కోసం చలో విజయవాడకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో వారిని నిలువరించేందుకు, అడ్డుకునేందుకు గృహ నిర్బంధాలు, నిఘా కెమెరాలు హెచ్చరికలు,ఎక్కడికక్కడ వాహనాలను ఆపివేసే ఆంక్షలు, రైలు వద్ద పోలీసులను పెట్టి అరెస్టులు, చివరకు చదువులు చెప్పే ఉపాధ్యాయులు ఉండే పాఠశాలల వద్ద పోలీసుల పహారాలతో జగన్ సర్కార్ నిర్బంధించడం తోనే వారిలో పట్టుదల పెరిగి చావోరేవో అని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు భావించబడే ఉద్యమం ఎగిసిపడి మహోద్యమం లాగా మారిందని, పోలీసు నిర్బంధాలతో, లాఠీలతో, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, అణచివేయలేరని ప్రభుత్వం గుర్తించాలని నూకసాని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఐఆర్ కంటే పిఆర్సీ ఎక్కువగా ఉండాలని, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి పిఆర్సీ పొందడం ప్రభుత్వ ఉద్యోగుల ప్రాథమిక హక్కు ఆ హక్కును కాలరాయడం జగన్ ప్రభుత్వానికి తగదని నూకసాని హితవు పలికారు. ఇప్పటికే ఆర్టీసీ, వైద్య, విద్యుత్ తదితర విభాగాలు తమ డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారని, జగన్ తన మొండి వైఖరి వదలకపోతే ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని నూకసాని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమ్మెకు, ఉద్యమాలకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, వారు కోరితే ప్రత్యక్షంగా ఉద్యమంలో తెదేపా పాల్గొంటుందని నూకసాని స్పష్టంగా ప్రకటించారు. నాడు ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు గారు రాష్ట్ర విభజన జరిగి, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్న సమయంలో ఉద్యోగులకు 43% శాతం ఫిట్మెంట్ ఇచ్చారని నూకసాని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డాక్టర్ నూకసాని బాలాజీ డిమాండ్ చేశారు.

# మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు చేయాలి

## - జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




**మార్కాపురం:** ప్రకాశం జిల్లాలో వెనకబాటు గురైన పశ్చిమ ప్రాంతానికి మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లాను ఏర్పాటు చేయాలని జిల్లా సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం రాత్రి మార్కాపురంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి కన్వీనర్ ఎస్ కె సైదా, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందే నాసరయ్య, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం,నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఇమ్మడి కాశీ నాథ్,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట గడ్డను టీడీపీ అడ్డాగా మారుస్తాం

## నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా॥ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట:** నరసరావుపేట గడ్డను టీడీపీ అడ్డాగా మార్చి టీడీపీ విజయ పతాకం ఎగురవేస్తామని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా॥ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో జరిగిన ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వైసీపీ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. అనంతరం చదలవాడ మాట్లాడుతూ... అప్పట్లో ఒక్కసారి అవకాశమంటూ ప్రజల కాళ్ళు పట్టుకొని బ్రతిమిలాడి ఓట్లు వేయించుకున్న వైసీపీ ప్రభుత్వం ఈ రోజు ప్రజల గొంతు పట్టుకుని అక్రమ వసూళ్ళకు పాల్పడుతూ ఇదేమని ప్రశ్నించిన వారి పై అక్రమ కేసులు బనాయిస్తుందని ప్రజలను ఇబ్బందులకు గురి చెయ్యాలని చూస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకునిగా చెలామణి అయిన సలీం మరియు మరో 20కుటుంబాల వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.అనంతరం సలీం మాట్లాడుతూ వైసీపీ అంటే అందరి పార్టీ అని అనుకొని గతంలో చేరామని వైసీపీ అధికారంలోకి వచ్చాక వారి రౌడీయిజం,వారు బెదిరింపులు గమనించాక వైసీపీ కొందరి పార్టీ అని ముస్లింలను వైసీపీలో చిన్నచూపు చూస్తుండడాన్ని తట్టుకోలేక తల్లి లాంటి తెలుగుదేశం పార్టీని వీడి బయటకు వచ్చి బాధపడ్డామని ఇప్పుడు మరలా టీడీపీలోకి రావడం కన్నతల్లి లాంటి పార్టీలోకి వచ్చిన భావన కలుగుతుందని గతంలో డా॥కోడెలను నరసరావుపేటలో గెలిపించి ముస్లింల సత్తా ఎలా చాటామో మరలా ఇప్పుడు డా॥చదలవాడను కూడా అదే రీతిలో గెలిపించి నరసరావుపేట గడ్డ చదలవాడ అడ్డా అని నిరూపిస్తామని చదలవాడ గెలుపుకై అనునిత్యం అలుపెరగని కృషి చేస్తామని తెలిపారు.అనంతరం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ సలీం మరియు 20 కుటుంబాల ముస్లీం సోదర,సోదరీలు టీడీపీలో చేరడం శుభసూచకమని వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని తెలిపారు.

# జగన్ పాలనలో తిరగని ఫ్యాన్లు- వెలగని బల్బులు....

## విసనకర్రలు కొవ్వొత్తులేదిక్కు

### - విద్యుత్ కోతలపై రెడ్యం సోదరుల నిరసన



**ఖాజీపేట:** ఎన్టీపీసీకి బకాయిలు చెల్లించనందున, బొగ్గునిల్వలపై క్షేత్రస్థాయిలో సమీక్షలు లేకపోవడం వల్లే రాష్ట్రంలో విద్యుత్ వినియోగానికి లోటు ఏర్పడిందని రెడ్యం సోదరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం వద్ద ముందస్తు ప్రణాళికలు లేకనే ఫ్యాన్లు తిరగడంలేదని, బల్బులు వెలగడంలేదని, విసనకర్రలు, కొవ్వొత్తులే రాష్ట్ర ప్రజలకు దిక్కుని ఎద్దేవా చేశారు. ఖాజీపేట మండలం దుంపలగట్టులో శనివారం సాయంత్రం తేదేపాశ్రేణులు నులకమంచాలపై కూర్చొని విసనకర్రలు విసురుకుంటూ కొవ్వొత్తులు పట్టుకొని వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఆందోళన నిర్వహించారు.

# నూతన వధూవరులకు నారా లోకేష్ పెళ్లి కానుకలు అందజేత





**మంగళగిరి:** మంగళగిరి పట్టణంలో శనివారం జరిగిన కళ్యాణ వేడుకల్లో నూతన వధూవరులకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పంపించిన పెళ్లి కానుకలను మంగళగిరి పార్టీ నేతలు అందజేశారు. పట్టణంలోని ఆంజనేయ కాలనీలో తిరువీధుల వెంకటేశ్వరరావు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులు "సాయి నాగ రమ్య - సురేంద్ర"లకు నారా లోకేష్ పంపిన పెళ్లి కానుకను టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి చిరంజీవి అందజేశారు. అనంతరం మంగళగిరి పట్టణ కుప్పరావు కాలనీకి చెందిన పంచుమర్తి చెంచయ్యకు కుమార్తె వివాహానికి హాజరై... నూతన వధూవరులు "సాయి అలేఖ్య - వెంకటేష్"లకు నారా లోకేష్ పంపిన పెళ్లి కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త నందం అబద్దయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ తెలుగుమహిళ అధ్యక్షురాలు ఊట్ల దుర్గమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌ప్లాన్ నిధుల్ని దారిమళ్లించి ఎస్సీ,ఎస్టీల నోరుకొట్టిన జగన్‌రెడ్డి

## - జగన్ పాలనలో రూ.60వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి
## - దళిత ప్రతిఘటన సభలో ఎమ్.ఎస్ రాజు మండిపాటు



**అమలాపురం:** వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించి దళితల నోరుకొట్టిందని టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎమ్.ఎస్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన మూడేళ్ల జగన్ పాలనలో దాదాపు రూ.60 వేల కోట్లు సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించారని రాజు మండిపడ్డారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా అమలాపురం నియోజకవర్గంలోని రాజోలులో ఎస్సీసెల్ ఆధ్వర్యంలో "దళిత ప్రతిఘటన సదస్సు" నిర్వహించారు. దళిత అనే పదమే సీఎం జగన్‌కు నచ్చదని, వైసీపీ పాలనలో దళితులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో దళితులే వైసీపీకి బుద్ధిచెబుతారని రాజు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ గంటి హరీష్, రాజోలు నియోజకవర్గ బాధ్యులు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు, కొత్తపేట నియోజవర్గ బాధ్యులు మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనందరావు, అమలాపురం నియోజకవర్గ బాధ్యులు ఆనందరావు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి ఆనంద్ సాగర్, హెచ్ఆర్‌డీ సభ్యులు వీర్రాజు, పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులను జగన్‌రెడ్డి నిండా ముంచారు

## - సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిందే
## - టీడీపీ నేత కొణతాల వెంకటరావు



**అనకాపల్లి:** సమాన పనికి సమాన వేతనం ప్రాతిపదికగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఎన్నికలకు ముందు ఎన్నికల తరువాత అనేక పర్యాయాలు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఇప్పుడు మాట తప్పి మడం తిప్పారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఘాటుగా విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి హామీల తప్ప ఆచరణలో అమలుకు నోచుకోలేదని ప్రతి నెల మూడవ శుక్రవారం కాంట్రాక్టు ఉద్యోగులు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి కేటాయించాలని అధికారులకు ఆదేశించినా ఈ మూడు సంవత్సరాల కాలంలో ఒకే ఒక్కరోజు ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించి తరువాత వీరి గురించి పట్టించుకునే నాధుడే లేదని వెంకటరావు వ్యాఖ్యానించారు. గత 20 ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్లకొకసారి పిఆర్సి ప్రకారం జీతాలు పెరిగిన అనంతరమే అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా జీతాలు పెరుగుతాయని తాజాగా రాష్ట్రప్రభుత్వం పీఆర్సీ కాలాన్ని పదేళ్లకు పెంచిందని అంటే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా తమ జీతాలు పెంపుదల కోసం మరో పదేళ్ళు ఎదురు చూడ వలసి వస్తుందని కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సైతం మరింత నష్టం కలిగించే విషయమని వెంకటరావు తెలిపారు.

# జగన్ అరాచక పాలనపై జనంలో చర్చ జరగాలి

## - ప్రజల్ని చైతన్యం చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది
## - గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో గౌరవ సభ



**గంగాధర నెల్లూరు:** టీడీపీకి పునర్వైభవం తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ భీమినేని చిట్టిబాబు కోరారు. శనివారం ఎస్ఆర్‌పురం మండలం, వేణుగోపాలపురం, శెట్టివానత్తం, వి విపురం , పంచాయతీల్లో గంధమనేని జయశంర్ ఆధ్వర్యంలో టీడీపీ గౌరవ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ... వైసిపి పాలనలో ఆరాచకాలు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ప్రభుత్వ అరాచకాలపై ప్రతి గ్రామంలో చర్చ జరగాలన్నారు. టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధిని, వైసీపీ పాలనలో జరుగుతున్న అరాచక పాలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు గుండయ్య, ప్రధాన కార్యదర్శి దాము, వాణిజ్య విభాగం అధ్యక్షుడు రామిరెడ్డి, అన్నామలై రాజశేఖర్ నాయుడు, వాసునాయుడు, ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి దోపిడీ అన్‌స్టాపబుల్

| పేదల ఇళ్ల కోసం జగన్ రెడ్డి తెచ్చిన అప్పు రూ.7,000 కోట్లు | కట్టిన ఇళ్లు 5 |
| --- | --- |
| అంటే ఒక్కో ఇంటికి ఖర్చు రూ.1400 కోట్లు | |

